www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

అనుబంధ సంచిక

శుక్రవారం, 16 ఆగస్టు 2024 పేజీలు : 3

## ప్రాజెక్టులపై చర్చకు మేము సిద్ధమే..

- మాజీ సీఎం కేసీఆర్, హరీష్ రావు సిద్ధమా..?
- వైరా సభ నుంచి సవాల్ విసిరిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..



వివరాలు 2లో





# రెండేళ్లలో సీతారాంను పూర్తి చేస్తాం

- సీతారాం ప్రాజెక్టు ద్వారా సాగునీరును నిరంతరాయంగా అందిస్తాం
- హరీష్ రావు ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- రెండు లక్షల రుణమాఫీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

రుణమాఫీ చేయలేరని కాంగ్రెస్ ప్రభుత్వం రుణ మాఫీ చేస్తే సిద్దిపేట ఎమ్మె ల్యే పదవికి రాజీనామా చేస్తానని హరీశ్‌రావు సవాల్ చేశారు. రుణమాఫీ అమలు చేశాం. హరీశ్‌రావు రాజీనామా చేయాలి లేదంటే తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం వైరాలో జరిగిన రైతు రుణమాఫీ బహిరంగ సభలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు.

• ఖమ్మం/ వైరా (అక్షరంన్యూస్)

2లో..

## జాతీయ జెండాను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

**పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు**

ఖమ్మం/ తల్లాడ (అక్షరం న్యూస్): ఖమ్మం నగరంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించిన భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క జాతీయ జెండాను ఆవిష్కరించి సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా స్వాగతం పలికారు.

2లో..





## ప్రజల సమగ్రాభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ప్రజాపాలన

- రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద
- 43 వేల 125 మంది రైతులకు 273 కోట్ల 82 లక్షల రూపాయల రుణమాఫీ పూర్తి
- మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం ద్వారా జిల్లా మహిళలకు 60 కోట్ల 32 లక్షలు ఆదా
- అర్హులందరికీ గృహ జ్యోతి, 500 రూపాయల గ్యాస్ సిలిండర్ పథకాల అమలు
- యాసంగి లో 733 కోట్ల విలువైన 3 లక్షల 35 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు
- 142 కోట్లతో రామగుండం లో 355 అదనపు పడకల ఆసుపత్రి భవనం నిర్మాణం
- ఇందిరా మహిళా శక్తి క్రింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు
- అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పన
- ఉత్తమ ప్రతిభ కనబర్చిన 140 మంది ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేత
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొన్న రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్

వివరాలు 2లో...

## రూ. 15 లక్షల చెక్కు వితరణ

**పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు**

రాజన్న సిరిసిల్ల /ముస్తాబాద్ /(అక్షరం న్యూస్ ): ముస్తాబాద్ మండలం పోతుగల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 78వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జరిగిన వేడుకల్లో మాజీ సర్పంచ్ తన్నీరు గౌతమ్ రావు ప్రోత్సాహంతో వెన్నమనేని శ్రీనివాసరావు (888) కూతురు విన్నమనేని హన్సిక

మిగతా 2 లో..



## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా బండారి కొమురయ్య



**కాల్వ శ్రీరాంపూర్,పెద్దపల్లి జిల్లా, ఆగస్టు 15 అక్షరం న్యూస్:** మండల కేంద్రంలో గురువారం వాయు పుత్ర ఆటో యూనిట్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.యూనియన్ అధ్యక్షుడిగా బండారి కొమురయ్య, ఉపాధ్యక్షులుగా అల్లంల పోచాలు, ప్రధాన కార్యదర్శిగా చిలుముల రాములు ఎన్నికైనారు. అనంతరం అధ్యక్షులు బండారి కొమురయ్య మాట్లాడుతూ యూనియన్ లోని డ్రైవర్లు, ఓనర్ల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి ఏసిపి గజ్జి కృష్ణకు ప్రశంస పత్రం



**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 15 అక్షరం న్యూస్:** పెద్దపల్లి అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ గా అనతి కాలములోనే శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు నేరాల నియంత్రణలో తనదైన ముద్ర వేసుకొని విశిష్ట సేవలు అందించిన గజ్జి కృష్ణకు స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా గురువారం రాష్ట్ర మహిళా కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. పోలీసు విభాగంలో ప్రజలకు అందించిన విశిష్టసేవలకు గానూ ఉత్తమ పోలీస్ అధికారిగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రశంసా పత్రం పెద్దపల్లి ఏసీపీ గజ్జి కృష్ణ యాదవ్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు. ఉద్యోగ రంగంలో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవడంతో పాటు ప్రత్యేక గుర్తింపుతో ముందుకు సాగాలని పలువురు ఆకాంక్షించారు.

## మహనీయుల త్యాగాలు మరువలేనివి

**- మున్సిపల్ చైర్ పర్సన్ మమత రెడ్డి**



**పెద్దపల్లి టౌన్ ఆగస్టు 15 అక్షరం న్యూస్:** దేశ స్వాతంత్ర్య సాధనలో మహనీయుల త్యాగాలు మరువలేనివి పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమత రెడ్డి అన్నారు. పెద్దపల్లి మున్సిపల్ 8వ వార్డులో గురువారం ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు కౌన్సిలర్ బొంకూరి భాగ్యలక్ష్మి సురేందర్ ఆద్వర్యంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన చైర్ పర్సన్ మమత రెడ్డి మాట్లాడుతూ మహనీయుల సాధనకు ప్రతీ ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు విధ్యార్థులకు నోటు పుస్తకాలు అందించారు. ఈసందర్భంగా వివిధ రంగాల్లో సేవలందిస్తున్న పలువురిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ నాజ్మీన్ సుల్తానా, కౌన్సిలర్ దేవనంది రమాదేవి, ప్రెస్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు చంద్రమొగిలి, నారాయణదాస్ అశోక్, మాజీ వార్డు సభ్యులు జావేద్, తూముల శ్రీనివాస్, కల్వల శంకర్, గండు రంగయ్య, చంద్రమౌళి, మంజూర్, వార్డు ఇంచార్జి గద్దల శ్రీనివాస్, ఆల్కా జవాన్ కనుకుంట్ల కరుణాకర్, తాళ్ళపల్లి అంజయ్య, వసీమ్ రాజా, బుచ్చయ్య, రాజు, కలీమ్, రాజ్ కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

# ఎంతోమంది త్యాగాల ఫలితమే స్వతంత్ర దినోత్సవం

**- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వీరేశం**



**ఓదెల/ పెద్దపల్లి ఆగస్టు 15(అక్షరం న్యూస్):** ఓదెల మండలంలోని పొత్కపల్లి ప్రెస్ భవన్లో 78వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఇరుకుల వీరేశం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం అధ్యక్షుడు వీరేశం జాతీయ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ 78వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు స్వతంత్ర దినోత్సవం రోజు జాతీయ జెండాను ఆవిష్కరించడం ఎంతో గర్వంగా ఉందని ఎందరో మహానుభావుల త్యాగఫలమే ఈ స్వతంత్ర దినోత్సవం అని 1947 ఆగస్టు 15 పాలకులు వేసిన సంకెళ్లలో మగ్గిపోయి భారతమాత తన బానిస సంకెళ్ళను తెంచుకున్న రోజు అని ఎందరో మహానుభావులు తమ మాతృభూమి కోసం జీవితాల త్యాగాల ఫలితమే ఈరోజు కోట్లాదిమంది భారతీయులు ఆకాంక్ష ఫలించిన రోజు అన్నారు . ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చెరుకు శంకర్ పరిపాటి దేవేందర్ రెడ్డి అంబాల కుమార్ నల్లగొని వెంకటేష్ గౌడ్ రాచర్ల తిరుపతి వంగ మహేష్ యాదవ్ పని సుదర్శన్ ముదిరాజ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ఉద్యమిద్దాం...





**- సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి.**

**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, ఆగస్టు - 15 (అక్షరం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఐఎం వేములవాడ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక సిఐటియు కార్యాలయం ముందు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేయడం జరిగింది
ముందుగా మహనీయుల చిత్రపటానికి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రం అశోక్ పూలమాలలు వేశారు అనంతరం సిపిఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ సభ్యులు ఎగమంటి ఎల్లారెడ్డి జెండా ఎగరవేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో కార్మిక సమస్యల పరిష్కారం కోసం ఉద్యమిద్దామని పిలుపునిచ్చారు. జాతీయ జెండాలను ఆనాటి నుండి నేటి వరకు స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందలేదని కొందరికే పాలకులు పంచి పెడుతున్నారని అన్నారు రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తూ కార్మికుల కర్షకులను కేంద్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు ఈ కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా స్వాతంత్ర్య పోరాటం స్ఫూర్తితో రాజ్యాంగం కల్పించిన హక్కుల పరిరక్షణ కోసం దేశవ్యాప్తంగా సంఘటిత ఉద్యమాలు ఉధృతం చేయాలని అదే మనకు స్వాతంత్ర సమరయోధులు అందించిన వారసత్వమని అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ముక్తికాంత అశోక్ మల్లారపు ప్రశాంత్ నాయకులు చిలుక బాబు, సాయి భరత్ ,శివ, మధు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ ఉషారాణి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / ఆగస్టు 15/ అక్షరం న్యూస్ :** నేటి స్వాతంత్ర్యం నాటి త్యాగధనుల ఫలితమని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. గురువారం నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో 78 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా నాగార్జున విద్యానికేతన్ స్కూల్లో జాతీయ జెండాను ఎగరవే శారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ ఉషారాణి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉషారాణి మాట్లాడుతూ.. చిన్ననాటి నుంచే నాటి స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో మనకోసం పోరాడి ప్రాణాలు విడిచిన మహానీయుల గురించి అందరూ తెలుసుకోవాలన్నారు. ఈ మేరకు ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్స్ హీనా, కరీం తదతరులు పాల్గొన్నారు.

## ఉన్నతవిద్యనభ్యసించి అత్యుత్తమ స్థాయికి ఎదగాలి



**జనగామ జిల్లా/రఘునాథపల్లి,/( అక్షరం న్యూస్ ) ఆగస్టు 15:** విద్యార్థులు ఉన్నత విద్యనభ్యసించి అత్యుత్తమ స్థాయికి ఎదగాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు రా పోలు రామ్మూర్తి అన్నారు. మండలంలోని కంచనపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన గొంగళ్ల స్పందన పదవ తరగతి 2023-24 విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలో ప్రథమ స్థానం పొందినందుకు జిల్లా కాంగ్రెస్ నాయకుడు రాపోలు రామ్మూర్తి గురువారం రూ.5 వేల నగదుతో పాటు%అ% ప్రశంసా పత్రంను అందజేశారు. కార్యక్రమంలో విజయ మేరీ, జోజి రెడ్డి, ఓరుగంటిమనోహర్, కామిడీ బుచ్చయ్య, తో పాటు